
జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 07 సెప్టెంబర్ 2025 పేజీలు : 14


2 లో..



### నేత పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు



2

### చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్

## పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు

# నిర్వర్తించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



2

నల్గొండ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి): గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లా డుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వ హించడం జరుగు తున్నదని, ఎలాంటి సిఫారసులకు, పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలు

2 లో..




- విచ్చలవిడిగా వ్యర్థ రసాయనాలు అరు బయట విడుదల
- పాడవుతున్న పంట పొలాలు, భూగర్భ జలాలు
- పట్టించుకోని పీసీబీ అధికారులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ( ప్రజ జ్యోతి)

వ్యవసాయానికి పనికిరాని బీడు భూముల్లో ఏర్పాటు చేయాల్సిన కాలుష్యకారక కంపెనీలను జన వాసాల సమీపంలో, పంటలు పండించే వ్యవసాయ పొలాల మధ్య నిర్మించడంతో కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల వ్యవసాయ పొలాలు, బోరు బావులు, ఊట చెరువులు ద్వారా సాగునీరు కలుషితమ వుతున్నాయని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు.



11 లో..

### మరోసారి ప్రారంభమైన ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు

### కుటుంబ పెద్ద మరణిస్తే 20 వేల ఆర్థిక సహాయం

2 లో..



# పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

గ్రామ పాలన అధికారులు పనిపై పూర్తి శ్రద్ధ వహించి విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శనివారం ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ కు హాజరై మాట్లాడుతూ గ్రామ పాలనాధికారుల కౌన్సిలింగ్ ను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరుగుతున్నదని, ఎలాంటి సిఫారసులకు, పక్షపాతానికి ఇందులో తావు లేదని అన్నారు. గ్రామ పలనాధికారులుగా ఉత్తర్వులు అందుకున్న వారు సోమవారం నాటికి నూటికి నూరు శాతం విధుల్లో చేరాలని కోరారు. అభ్యర్థులందరి సమక్షంలోనే ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఐచ్ఛికాల మేరకు పోస్టింగులు కేటాయించడం జరుగుతున్నదని, అందువల్ల గ్రామ పాలన అధికారులు వారి ఐచ్ఛికం మేరకు తీసుకున్న పోస్టులలో చేరి శ్రద్ధ వహించి పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వానికి రెవిన్యూ శాఖపై ప్రత్యేక శ్రద్ధ ఉందని, దాన్ని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాల్సిన బాధ్యత గ్రామ పాలన అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేత పరిశ్రమలను సందర్శించిన విద్యార్థులు



**చిట్యాల సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం నేరడ గ్రామంలోని నేత పరిశ్రమలను పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ విద్యార్థులు శనివారం సందర్శించారు. పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్ పద్ధతుల్లో బట్టలు తయారయ్యే విధానాన్ని విద్యార్థులు ఈ సందర్భంగా తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బట్టలు తయారు చేసే విధానాన్ని వినడం ద్వారా తెలుసుకున్న విద్యార్థులు దానిని ప్రత్యక్షంగా వీక్షించడం ద్వారా బట్టల తయారీపై వారు మరింత అవగాహనను ఏర్పరచుకున్నారు. పాఠశాల విద్యార్థులకు నేత కార్మికుడు మిరియాల ప్రభాకర్ బట్టల తయారీ విధానం గురించి వివరించారు. పత్తి వడకడం, నూలు తయారు చేయడం, కండెలు పట్టడం, బట్ట నేయడం గురించి ఆయన విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. పవర్ లూమ్ తో పాటు, మగ్గం పై వస్త్రం తయారీ విధానాలనులను వి ద్యార్థులు తెలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నా ర్కట్ పల్లి మండలం బ్రాహ్మణ వెల్లంల గ్రామంలోని ఉదయ సము ద్రం ప్రాజెక్టుని విద్యార్థులు సందర్శించారు. వ్యవసాయ ఆధారిత రిజర్వాయర్ కావడంతో దాని ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ సిబ్బంది బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెద్ది పద్మ, నమ్ముల ఆనంద్ కుమార్, భిక్షం రెడ్డి, షమీమ్ ఉన్నీసా బేగం, పి సంతోష, ఎస్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పెద్ద మరణిస్తే 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**నల్గొండ జిల్లా కలెక్టర్: ఇలా త్రిపాఠి**

**చండూరు సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**

కుటుంబ పెద్ద చనిపోయిన పరిస్థితుల్లో కుటుంబానికి సహకారంగా జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఒకేసారి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ పథకానికి అర్హులైన వారిని దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. శనివారం ఆమె చండూరు తహసీల్దార్ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 59 సంవత్సరాల లోపు వయసు ఉన్న కుటుంబ పెద్ద ఒకవేళ ఏదైనా కారణం చేత మరణించి ఉంటే జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి అతిపెద్ద కుటుంబం అర్హులని, ఈ పథకం కింద రోజుల్లో వారి కుటుంబ సభ్యుల అకౌంట్లో 20 వేలు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలి

## రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్






**నల్గొండ సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

చిన్నారులు కష్టపడి చదివి జీవితంలో మంచి స్థానంలోకి రావాలని రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు. శనివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పానగల్ లో ఉన్న చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను వారి శ్రీమతి గజాల అంజుమ్ అక్తర్ తో కలిసి సందర్శించారు. చైల్డ్ కేర్ సెంటర్ లోని చిన్నారులను ఉద్దేశించి చైర్మన్ మాట్లాడుతూ జీవితం ఘర్షణలతో కూడుకొని ఉన్నదని, ప్రతి ఒక్కరు కష్టపడి చదివితేనే ముందుకు వెళ్తారని, ముఖ్యంగా పిల్లలు తప్పనిసరిగా చదువుకోవాలని అన్నారు. చదువుకునెందుకు ప్రభుత్వం అనేక అవకాశాలు, సౌకర్యాలను కల్పిస్తున్నదని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, భారత రాజ్యాంగం చదువుకునే హక్కును కల్పించిందని అన్నారు. గొప్పవారు కావాలనే పట్టుదల, సంకల్పం తో చదువుకోవాలని, ఎవరి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉంటుందని, అప్పుడే సమాజంలో గౌరవంగా బ్రతకగలుగుతామని తెలిపారు. దాతల సహకారంతో చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ ను నడిపిస్తున్న నిర్వాహక అధ్యక్షులు నాగసేనారెడ్డిని ఆయన అభినందించారు. ఈ కేంద్రం ద్వారా 500 మందిని చదివించి అభివృద్ధి చేయడం, 43 మంది అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం చాలా గొప్ప విషయమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా చైల్డ్ కేర్ సెంటర్ లోని పని చేస్తున్న వారిని ఆయన సన్మానించారు. చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగసేనారెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రారంభించిన చారుమతి చైల్డ్ కేర్ సెంట్రల్ ద్వారా ఇప్పటివరకు 500 మందికి చదువులు నేర్పించి వారిని పెద్దవారిని చేయడం జరిగిందని, అందులో చాలా మంది ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది వివిధ ప్రొఫెషన్లలో స్థిరపడ్డారని తెలిపారు. దాతలు, స్నేహితులు, ఇతరుల సహాయంతో ఈ కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సిడబ్ల్యుసి చైర్మన్ కృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, ఎల్ఐసి పాలసీదారుల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కట్ట వెంకటరెడ్డి, సి డబ్ల్యూ సి సభ్యులు వెంకన్న,డిపిసి సభ్యులు గణేష్, సిడిపిఓ నిర్మల, మేనేజర్ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యం వెదజల్లుతున్న పరిశ్రమలు

## – విచ్చలవిడిగా వ్యర్థ రసాయనాలు అరు బయట విడుదల
## – పాడవుతున్న పంట పొలాలు, భూగర్భ జలాలు
## – పట్టించుకోని పీసీబీ అధికారులు

వ్యవసాయానికి పనికిరాని బీడు భూముల్లో ఏర్పాటు చేయాల్సిన కాలుష్యకారక కంపెనీలను జన వాసాల సమీపంలో, పంటలు పండించే వ్యవసాయ పొలాల మధ్య నిర్మించడంతో కొయ్యలగూడెం పరిసర ప్రాంతాల వ్యవసాయ పొలాలు, బోరు బావులు, ఊట చెరువులు ద్వారా సాగునీరు కలుషితమవుతున్నాయని రైతులు గోడు వెళ్లబోసుకున్నారు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ( ప్రజ జ్యోతి)**

చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం రెవిన్యూ పరిధిలో గల కేమికల్, ఆయిల్, పార్మ పరిశ్రమలు ప్రొడక్షన్ ప్రాసెస్ అయ్యాక వెలువడే వ్యర్థ రసాయన జలాలను ఇష్టారీతిగా ఎక్కడబడితే అక్కడ వదిలేస్తున్నారు. రసాయనాలతో కూడిన నీరు పారడంతో వ్యవసాయ భూములు నిస్సారంగా మారుతున్నాయి. వేసిన పంటలు దెబ్బతింటున్నాయని రైతులు వాపోతున్నారు. వ్యర్థ రసాయన జలాలు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయి. కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో పొగ, దుర్వసన వెలువడుతుండటంతో కొయ్యలగూడెం, దేవలమ్మ నాగారం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – పాడవుతున్న పంటపోలాలు, భూగర్భ జలాలు కంపెనీల వ్యర్థ జలాలతో బావులు, పంటపొలాలు కలుషితమవుతున్నాయి. ఆ నీటిని పంటలకు వాడలేని పరిస్థితి. పశు వుల దాహార్తి తీర్చేందుకు, వీలులేకుండా పాడవుతున్నాయి.కంపెనీలో పేరుకుపోయిన వ్యర్థ జలాలను అదే ఆవరణంలో గతంలో వేసిన బోరు బావి లోకి వదులుతున్నట్లు సమాచారం. దీంతో పరిసర ప్రాంతాల్లో ఉన్న బోరు బావులు, చెరువులో ఉన్న నీరు మొత్తం కలుషితమవుతుంది. రైతులు పండించే పంట పొలాలు సైతం దెబ్బతింటున్నాయని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### యజమానులతో నాయకులు, అధికారుల కుమ్మక్కు

ఫ్యాక్టరీల యాజమాన్యాలతో కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) ఆఫీసర్లు కుమ్మక్కయ్యారనే ఆరోపణలున్నాయి. ఫిర్యాదులు వచ్చినప్పుడు నోటీసులిచ్చి చేతులు దులుపుకోవడం తప్ప కంపెనీలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. జనం ఆందోళన చేసిన సందర్భాల్లో ఒకటి రెండు సార్లు ఫ్యాక్టరీలను సీజ్ చేసినా నెల రోజుల్లోనే తెరచుకుంటున్నాయి. ఫ్యాక్టరీ ఓనర్లతో పొలిటికల్ లీడర్లకూ దోస్తానా ఉంది. లోకల్ లీడర్ల ఖర్చులన్నీ కంపెనీలే భరిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇటు లీడర్లు, అటు ఆఫీసర్ల అండతో ఫ్యాక్టరీల యాజ మాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నాయని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు.



# లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న శ్రీ లక్ష్మీ సాయి లారీ సప్లై ఆఫీస్



కోదాడ టౌన్, సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణంలోని కాన్వాసింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా గణనాథుడు ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడి సన్నిధిలో గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న 250 కేజీల లడ్డును వేలం పాటల ద్వారా శ్రీ లక్ష్మీ సాయి లారీ సప్లై ఆఫీస్ వారు కైవసం చేసుకున్నారు. స్వామి వారిని భక్తి శ్రద్ధలతో భక్తులు పూజించి తమ యొక్క కోరికలను తీర్చాలని వేడుకున్నారు. కాన్వాసింగ్ అసోసియేషన్ వారు గణేశుని నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. గట్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించారు. శ్రీ లక్ష్మీ సాయి లారీ సప్లై ఆఫీసు చింతల వీరయ్య 3,51,557 రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అరవపల్లి హనుమంతరావు, ఉపాధ్యక్షులు గోవిందరావు ,ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్ రావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేలంలో వినాయక భక్త భజన మండలి లడ్డూను కైవసం చేసుకున్న క్రిస్టల్ టౌన్షిప్ ఫౌండర్,బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎం ఏ మజీద్ బాబా



భువనగిరి,సెప్టెంబర్ 6

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణంలోని క్రిస్టల్ టౌన్షిప్ ఆవరణలో వినాయక భక్త భజన,మండలి ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహిం చినటువంటి, గణనాథుని యొక్క నవరాత్రులు ముగించుకొని ,నిమజ్జన శోభాయాత్రలో భాగంగా క్రిస్టల్ టౌన్షిప్ బాబా ఇన్ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఎంఏ మజీద్ బాబా,భక్త భజన మండలి వారు నిర్వహించిన వేలంపాటలో నవరాత్రులు పూజలు అందుకున్నటువంటి గణనాథుని యొక్క లడ్డును వేలంలో కైవసం చేసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎంఏ మజీద్ బాబా, మాట్లాడుతూ కులాలకు మతాలకతీతంగా భువనగిరి,పట్టణంలో ఎక్కడా లేనటువంటి విధంగా క్రిస్టల్ టౌన్షిప్ వెంచర్లో అందరూ ఐకమత్యంతో,గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ వినాయక భక్త భజన మండలిని,ఏర్పాటు చేసుకుని నవరాత్రులు గణనాథుని యొక్క పూజలను చాలా ఘనంగా నిర్వహించడం భక్తి శ్రద్ధలతో ఇలాంటి కార్య క్రమాలు స్నేహభావాన్ని పెంపొందించే విధంగా కులాలతో,మతాలతో ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కలిసిమెలిసి ఉండేటట్టు ఈ యొక్క వెంచర్లో పూజలు అందుకున్నటువంటి గణనాథుని యొక్క భక్త భజన మండలి స్ఫూర్తిగా ఉండాలని ఇదే స్ఫూర్తి దేశవ్యాప్తంగా కొనసాగే విధంగా ఆ భగవం తుడు ఆశీర్వదించాలని ప్రజలందరూ కూడా సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో సుఖంగా జీవించే విధంగా ఉండాలని కోరుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాయితీపై వ్యవసాయ ' పనిముట్లు'



తుంగతుర్తి, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2025–2026 సంవత్సరానికి గాను సంయుక్తంగా రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పనిముట్లను రైతులు పొందాలని తుంగతుర్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... 40 నుండి 50% సబ్సిడీపై అందిస్తున్న మండలానికి చేతితో, బ్యాటరీతో మందు కొట్టే పంపులు 1091 మంజూరు కాగా జనరల్ 818, ఎస్సీ 175, ఎస్టీకి 98 కేటాయించామని,తైవాన్ పవర్ స్ప్రేయర్లు 160 కేటాయించగా ఇందులో జనరల్ కు 119, ఎస్సీ- 27, ఎస్టీకి 14 కేటాయించినట్లు చెప్పారు. అలాగే రోటోవేటర్లు 50 ఉండగా జనరల్ 37, ఎస్సీ-8, ఎస్టీకి 5 కేటాయించామని, విత్తనాలు, ఎరువులు వేసే డ్రిల్ మిషన్లు 10 మంజూరు కాగా,జనరల్ 7, ఎస్సీ 2, ఎస్టి 1 కేటాయించామని, ట్రాక్టర్ తో దున్నే పనిముట్లు కల్టివేటర్ డిస్క్ ఆరో నాగలి దమ్ము చక్రాలు మొదలైనవి 74 మంజూరు కాగా జనరల్ 55, ఎస్సీ 12, ఎస్టి 7 కేటాయించామని, పొలం గట్టు వరాలు చెక్కె యంత్రాలు 5 మంజూరు కాగా జనరల్ 3, ఎస్సీ 1 ఎస్టీ 1, పవర్ వీడర్స్ 6 మంజూరు కాగా, జనరల్ 4 ఎస్సీ 1 ఎస్టి 1, బ్రెష్ కట్టర్స్ 12 మంజూరు కాగా, జనరల్ 9, ఎస్సీ 2, ఎస్టీ 1 పవర్ టిల్లర్స్ 8 మంజూరు కాగా జనరల్ 6, ఎస్సీ 1 ఎస్టీ 1, మొక్కజొన్న వలిచే యంత్రాలు 5 మంజూరు కాగా జనరల్ 3 ఎస్సీ 1 ఎస్టి 1 వరి గడ్డి కట్టలు కట్టే యంత్రాలు 7 మంజూరు గాక జనరల్ 4, ఎస్సీ 2 ఎస్టీ 1 కేటాయించామని వీటన్నిటిపై ఎస్సీ ఎస్టీ మహిళ చిన్న మరియు సన్న కారు (5 ఎకరాల లోపు) రైతులకు 50 శాతం సబ్సిడీ ఉంటుందని, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ కేటాయించినట్లు వెల్లడించారు. ఇట్టి యంత్రాల కొరకు దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాస్ పుస్తకం ట్రాక్టర్కు సంబంధించిన పనిముట్లు అయితే ట్రాక్టర్ అర్ సి జిరాక్స్ , రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, తీసుకొని ఈనెల 15వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం కొరకు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

# త్రిపులా ఆర్ రోడ్డుకు మా భూములు ఇచ్చేది లేదు..

# పుట్టపాక రైతుల రాస్తారోకో



సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి) : త్రిబుల్ ఆర్ రోడ్డుకు తమ గ్రామంలోని భూములు ఇవ్వమని సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన రైతులు స్పష్టం చేశారు. శనివారం పుట్టపాక గ్రామంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. తమ తాత తండ్రుల నుంచి వారసత్వంగా వస్తున్న పట్టా భూములను ఇవ్వలేమని అన్నారు. ఓ ఆర్ ఆర్ నుంచి ఆర్ ఆర్ వరకు 40 కిలోమీటర్ల దూరం ఉంటుందని చెప్పిన ప్రభుత్వం ప్రస్తుతం 30 కిలోమీటర్లు కూడా లేదని అందుకే తమ భూములు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. ఈ రాస్తారోకో కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొంతగాని పెద్దలు, గాజుల అంజయ్య, ఐతరాజు రాములు, నెల్లికంటి రాములు, పోలగోని జంగయ్య, నడికుడి నరసింహ, గోవిందు మల్లేష్, చిలువేరు జంగయ్య, కొత్త శ్రీకాంత్, చేన్నోజు బ్రహ్మాచారి, పాల్గొన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## -వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం

హుజూర్ నగర్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):

నేటి సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం జర్నలిస్ట్ డే సందర్భంగా పట్టణంలోని కన్యకా పరమేశ్వరి సత్రం నందు వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్,వాసవి వనిత క్లబ్ వారు మాట్లాడుతూ జర్నలిస్టులు ఎలాంటి లాభాపేక్ష లేకుండా సమాజానికి ఎన్నో సేవలు అందిస్తున్నారు. అనంతరం పేరూరి అశోక్ కుమార్,జ్యోతిలు 12,000 రూపాయల విలువ గల కూలర్ విలేకరులకి అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు, బచ్చు రామారావు,వాసవి వనిత క్లబ్ లెజెండ్ క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీ రాణి, ప్రధాన కార్యదర్శి ప్రవళిక, హరీష్, ఉప్పల రామ్, నరేష్, పోలిశెట్టి నరసింహారావు, ఒరుగంటి నాగేశ్వరరావు, దాస నాగేశ్వరావు, వరగాని శ్రీనివాసరావు, కొండలరావు, మురళి, పెండ్యాల నాని, స్వామి, గోపి, ఉప్పలంచు సతీషు స్వామి, గోపి, గణేష్, బూరుగు శీను, మట్టపల్లి శ్రీమన్నారాయణ, చంద్రం, ఆరేటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ గుంటి పిచ్చయ్యకు కవిత్వం రాయటంలో ప్రశంసా పత్రం






**మఠంపల్లి సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ పిచ్చయ్యకు ఐఎస్ఓ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా ఆన్లైన్ కవితలు పోటీలు నిర్వహించడం జరిగింది.గురువు సమాజాన్ని రూపుదిద్దు శిల్పకారుడు అనే అంశంపై కవితలను స్వీకరించడం జరిగింది.కవులు,రచయిత,సాహితీవేత్తలు,మేధావులు,సామాజిక స్పృహ కలిగిన మొదలగు వారు ఈ పోటీలో పాల్గొన్నారు కవితా శీర్షికను వాట్సప్ ద్వారా తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ సీఈవో డాక్టర్ యూవీ రత్నం విజయవాడ, అంతర్జాతీయ ప్రోగ్రాం డైరెక్టర్, ప్రోగ్రాం కన్వీనర్,డాక్టర్ దానశి ఉషారాణి ఆధ్వర్యంలో ఉత్తమ న్యాయ నిర్ణేతల ద్వారా 400 కవితలలో 100 కవితలను ఎంపిక చేసి ఆదివారం మహాకవి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా గారి జయంతి సందర్భంగా అక్కినేని ఆడిటోరియం హనుమంతరాయ గ్రంథాలయం నందు విజేతలకు అవార్డులు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.విజేతగా నిలిచిన 100 కవులలో మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన నట ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య, ఉభయ రాష్ట్రాలలోని తెలంగాణలో ఎంపికైన 42 కవితలలో ఆరో కవితగా డాక్టర్ గుంటి పిచ్చయ్య కవిత నిలిచింది అని తెలియజేశారు.ఈ కవితలు పోటీలలో విజయం సాధించడం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు ముఖ్యంగా అమృత శ్రీ వర్షిని సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు ఉభయ రాష్ట్రాల డాక్టర్ గుంటి పిచ్చయ్య ,అభిమానులు, కళాకారులు కవులు సన్నిహితులు తదితరులు ఆనంద డోలమాలికలలో తేలియాడారు హర్షాదిరేఖాలు, తెలియజేశారు.

# అక్షర యోధుడికి ... జర్నలిస్ట్ ల తుది అశ్రునివాళి...!


### గుండెపోటు తో మృతి చెందిన టివి 5రిపోర్టర్ దండ భాస్కర్ అంతిమ యాత్ర కు తరలివచ్చిన పుర ప్రముఖులు, జర్నలిస్ట్ లు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06,( ప్రజాజ్యోతి ):**

పట్టణానికి చెందిన టివి5 సీనియర్ రిపోర్టర్ దండ భాస్కర్ (51) గుండెపోటుతో శుక్రవారం రాత్రి అకాల మృత్యువాత పడ్డాడు. గత 26 సంవత్సరాలుగా టీవీ5 రిపోర్టర్ గా, సిటీ కేబుల్ న్యూస్ రీడర్



గా పనిచేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నాడు. శుక్రవారం రాత్రి సిటీ కేబుల్ ఆఫీస్ లో పలు న్యూస్ లను కంపోజ్ చేస్తూ ఆకస్మిక గుండెపోటుతో కుప్పకూలిపోయాడు. ఆ సమయంలో ఆఫీసులో ఎవరూ లేకపోవడంతో సకాలంలో వైద్యం అందక మృత్యువాత పడ్డాడు. కాసేపటికి అక్కడి చేరుకున్న మరికొందరు రిపోర్టర్లు హుటాహుటిన పట్టణంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ఈదులగూడెంలోని ఆయన స్వగృహానికి తరలించారు.




అందరివాడు గా, మృధుస్వభావి గా మంచి గుర్తింపు పొందిన భాస్కర్ అకాల మృతి పై సమాచారం అందుకున్న పట్టణానికి చెందిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కరరావు, తిప్పన విజయసింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, జిల్లా జర్నలిస్టులతో పాటు, స్థానిక జర్నలిస్టులు పెద్ద ఎత్తున తరలివచ్చి భాస్కర్ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు. అనంతరం మిర్యాలగూడ పురవీధులలో భారీ ఎత్తున అంతిమయాత్ర, ర్యాలీ నిర్వహించారు. ఈదుల గూడా శివారులోని స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.చనిపోతూ మరొకరికి కంటివెలుగైయ్యాడు :- గుండెపోటుతో అకాల మృత్యువాత పడ్డ టీవీ5 రిపోర్టర్ భాస్కర్ రెండు కళ్ళను కుటుంబ సభ్యులు డైమండ్ నేత్రనిధికి ధానమిచ్చి అంతటి బాధలో కూడా ఆదర్శంగా నిలిచారు.



# కుమ్మరి వీధి వినాయకుని ఘన ఊరేగింపు

**ఆకట్టుకున్న కుమ్మర మహిళలు యువకుల డాన్సులు**

**మండల వ్యాప్తంగా ముగిసిన వినాయక నిమజ్జనాలు**





**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా శనివారం వినాయక నిమజ్జనాల ఊరేగింపులు ప్రజలను ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో ఏర్పాటుచేసిన భారీ వినాయకుని ఊరేగింపు ప్రజలను ఆకట్టుకున్నది. ఉదయం 9 నుంచి ప్రారంభమైన వినాయక నిమజ్జన ఊరేగింపు సాయంత్రం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపు మహిళలు, యువకులు, చిన్నారులు డ్యాన్సులతో ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. కోలాటం ఆటలకు అనుగుణంగా వందలాది పంది కుమ్మర మహిళలు, యువకులు డాన్సులు చేస్తూ వినాయక ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ ఊరేగింపు సాయంత్రం వరకు కొనసాగడం విశేషం. ప్రతి సంవత్సరం కుమ్మర వీధిలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహం నిమజ్జన యాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుండడం పట్ల ప్రజలలో విశేషంగా ప్రాచుర్యం పొందుతూ వస్తున్నది.

# యూరియా కొరత తీర్చాలి

**-సిపియం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి**

**హుజూర్ నగర్ సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర రైతాంగం యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని,వెంటనే యూరియా కొరత తీర్చాలని సిపియం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం పట్టణ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు ప్రభుత్వాలు రైతులకు వ్యవసాయ సీజన్ కంటే ముందే ఎరువులు అందుబాటులో ఉంచుతామని ప్రకటనలు చేశారు. కానీ ప్రస్తుతం యూరియా కొరత తీవ్రంగా ఉందని,ఇటీవల కాలంలో ఎన్నడూ ఎదురు కాని సమస్య నేడు రైతులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూరియా కోసం సొసైటీల వద్ద ఇంట్లోని భార్యా,భర్తలు, తల్లిదండ్రులు,ముసలి వాళ్లు, పిల్లలు అందరూ తెల్లవారుజామునుండే పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో వేసంగి సీజన్లో ఐకెపి,సొసైటీల ద్వారా అమ్ముకున్న ధాన్యానికి ప్రభుత్వం ఇస్తానన్న 5 వందల బోనస్ మూడు నెలలు గడుస్తున్నా నేటికీ అందలేదన్నారు.వెంటనే రైతాంగానికి బోనస్ అందించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుర్గి బ్రహ్మం,వట్టేపు సైదులు,పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల మురళి, తుమ్మకొమ్మ యోన, శీలం వెంకన్న, చింతకాయల మల్లయ్య,పంగ వెంకటి,ముసిని శంబయ్య తదితరులు ఉన్నారు.



# అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం



**మఠంపల్లి సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి**

మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం సెక్టార్ పరిధిలోని కొత్త దొనబండ తండా అంగన్వాడి టీచర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో శనివారం అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ బానోతు విజయ బాల నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రాల్లో అన్న ప్రసన్నం, అక్షరభ్యాసం, శ్రీమంతం,పుట్టిన రోజు వేడుకలు లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవాలని,గ్రామ ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాలకు సహకరించాలని,గర్భిణీ స్త్రీలు,బాలింతలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ సరితా ఆశా వర్కర్ లక్ష్మీ, ఝాన్సీ అంగన్వాడీ ఆయాలు, మహిళలు గర్భిణీ స్త్రీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న నల్లగొండ మహిళ ఐటిఐ కళాశాలలో ఐటిఐ అభ్యర్థులకు అప్రెంటిస్ మేళా

**నల్లగొండ సెప్టెంబర్ 06, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :**

ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ నెల 9న నల్లగొండ మహిళ ఐటిఐ కళాశాలలో జరిగే అప్రెంటిస్ మేళా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ భూక్య శ్రీరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐ లో ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్, డ్రాఫ్ట్ మెన్, ఇన్స్ట్రుమెంట్, స్టెనోగ్రఫీ, డ్రెస్ మేకింగ్, వెల్డర్ లలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ మేళాలో పాల్గొనవచ్చును అన్నారు. మేళాలో పాల్గొనే వారికి హెటిరో, డిఇసి, రెడ్డీస్ ల్యాబ్, కినస్, మధులి, అడ్వాస్త్ర, వంటి కంపెనీలలో అవకాశం లభిస్తుంది అన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు ఫోటోలు, ఆధార్ బయోడేటా ఫారంతో పాటు రెండు సెట్ల జిరాక్సులతో హాజరుకావాలని కోరారు.

# విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లోనూ ముందుండాలి

**కోదాడ టౌన్ ,సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి ):**

విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లోనూ ముందుండాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మామిడి రామారావు అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫామ్ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు.మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయిలో వాలీబాల్ పోటీలో కోమరబండ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలవడం సంతోషకారన్నారు.భౌషత్ లో విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోవిందు, పి ఈ టి కొండల్, శేషు గిరి చందూలాల్ సత్యనారాయణ రెడ్డి ఖలీల్ అహ్మద్ గిరి జ్యోతి మేడం పిడతల శ్రీను ఏడుకొండలు పిడిమత్స్యశాఖ డైరెక్టర్ నాగుల్, అబ్దుల్ రెహమాన్, రాయపూడి రమేష్, వరద చారి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంటింటి సర్వే

### ధర్నాను విజయవంతం చేయాలి: కొలిశెట్టి యాదగిరి

**తుంగతుర్తి, సెప్టెంబర్ 6,(ప్రజా జ్యోతి):**



ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని,ప్రజా సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు. శనివారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ మేరకు పలువురు గ్రామస్తులు ఉత్తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ... గ్రామాల్లో గ్రామ పంచాయతీ పాలకులు లేకపోవడం వల్ల ఇక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని మురికి కాలువ శుభ్రం చేయకపోవడం చెత్త చెదారం తో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని అన్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా మహిళలు కేవలం కాంగ్రెస్ పార్టీ వాళ్ళకే ఇస్తున్నారని అర్హత కలిగిన వారికి ఇవ్వకపోవడంతో నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.60 సంవత్సరాలు దాటిన అనేకమంది వృద్ధులకు పింఛన్లు లేకపోవడం, భర్తలు కోల్పోయిన వారికి వితంతు పింఛన్ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే గ్రామాలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈనెల 8 న స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు చేపడుతున్న ఈ ధర్నాలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, గడ్డం ఎల్లయ్య, యాదగిరి, రామచంద్రు, గుడిపాటి వెంకన్న, బోనాల వెంకన్న, ఉప్పుల సోమయ్య, సత్తయ్య, దుర్గమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి అండగా... జననేత బి ఎల్ ఆర్

### జర్నలిస్ట్ భాస్కర్ కుటుంబానికి 50 వేల తక్షణ సహాయం అందించిన ఎమ్మెల్యే

### ఆడపిల్లల భవిష్యత్తుకు అన్నగా అండగా ఉంటా అంటూ భరోసా

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 06,( ప్రజాజ్యోతి ):**





ఎవరికి ఆపద వచ్చినా కుటుంబానికి అన్నగా, అండగా ఉంటానంటూ భరోసా కల్పించే జనం మెచ్చిన జననేత మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) గుండెపోటుతో అకాల మృత్యువాత పడ్డ టీవీ పై రిపోర్టర్ దండ భాస్కర్ కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం భాస్కర్ మృతదేహానికి ఘనంగా నివాళులర్పించిన ఆయన తక్షణ సహాయంగా కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఇది సహాయం కాదని, మీడియా ద్వారా భాస్కర్ అందించిన ప్రజాసేవకు తమ బాధ్యతగా అందిస్తున్న గౌరవమని అన్నారు. భాస్కర్ కు చదువుకుంటున్న ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని తెలుసుకొని వారి చదువులకు, భవిష్యత్తుకు ఆ ఇంటి పెద్దన్నగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, తాజా మాజీ కౌన్సిలర్లు దేశి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, రవి నాయక్, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ యూరియా అందుబాటులో ఉంచాలి- సిపిఎం డిమాండ్

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)

మండల వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ ఇబ్బందులు కలగకుండా రైతులకు సరిపడంత యూరియా అందుబాటులో ఉంచాలని సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శులు కోట రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో యూరియా కొరతను నిరసిస్తూ భూదాన్ పోచంపల్లి వ్యవసాయ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అలాగే రైతులకు యూరియ అందుబాటులో ఉంచాలని వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచంపల్లి మండల వ్యాప్తంగా రైతులు సరిపడా యూరియా అందుబాటులో లేక రోజుకు కేవలం ఒకటి రెండు బస్తాలు ఇవ్వడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులందరికీ సరైన సమయంలో యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి మంచాల మధు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గల లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి కృష్ణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి జంగారెడ్డి రాజు అలీ తదితరులు పాల్గొన్నారు.



# శోభాయమానంగా శ్రీ మహా గణపతి రథోత్సవం



భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి)



పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మహా గణపతి నవరాత్రోత్సవాలలో భాగంగా అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ పద్ధతిలో శోభాయమానంగా శ్రీ మహా గణపతి రథోత్సవంను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చటి అరటి, కొబ్బరి, మామిడి, తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరింపబడిన పుష్ప రథంపై సుఖాసీనుడైన మహా గణపతి స్వామి, మేళతాళాలు, మృదంగ వాయిద్యాలు, కోలాటం, భక్తి రస విన్యాసాల నడుమ పట్టణ పురవీధుల గుండా పయనించి భక్తులందరినీ అనుగ్రహించి తిరిగి దేవాలయానికి వేంచేయడం జరిగింది. ఆద్యంతం భక్తులలో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని ఈ వేడుక నింపింది. ఈ కార్యక్రమంలో అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, దేవాలయ అధ్యక్షుడు కడవేరు వెంకటేశం, భారత వాసుదేవ్, శ్రీ మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు సీత సత్యనారాయణ, జాతీయ బీసీ సంఘం నాయకులు సూర్యనారాయణ, నరేందర్, భజన మండలి అధ్యక్షులు రవ్వ లక్ష్మణ్ దేవాలయ ధర్మకర్త మండలి సభ్యులు కార్యదర్శి సీత కృష్ణ, ముసునూరు యాదగిరి, భోగ విజయకుమార్, దొర్నాల కారుణకర్, మిర్యాల వెంకటేశం, కేమ విష్ణు, వేముల ఆనంద్, ఏర్పా విగ్నేష్, గుండు బాలనర్సింహా, సకినాల జయమ్మ, వల్లందాస్ శోభ, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత రాంపల్లి రేణుకకు సన్మానం



నార్కట్ పల్లి సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని తొండలవాయి గ్రామంలో పనిచేస్తున్న రాంపల్లి రేణుకకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం పట్ల తొండలవాయి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఉపసర్పంచ్ చింత సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన రేణుక గారిని శాలువాతో సన్మానించి మన తొండలవాయి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు రావడం చాలా సంతోషం ఇంకా మరెన్నో అవార్డులు అందుకోవాలని మన గ్రామం పేరు రాష్ట్రసయిలు తీసుకుపోవాలని అదేవిధంగా విద్యార్థులను మంచి ఉన్నత స్థానాలకు తీసుకపోయే విధంగా విద్యను అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ బెల్లి ఎర్రగోపాల్ యువ నాయకులు చింతా విక్రం, రాము, ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, అయేషా, విజయలక్ష్మి, కృష్ణ, సైదులు, రమాదేవి, రుక్సానా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది ...

## కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్..

నడిగూడెం, సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి:

రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసింహారావు విద్యుత్ ఘాతంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని కోదాడ వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం నడిగూడెం మండలంలోని రత్నవరం గ్రామంలోని నిర్వహించిన నరసింహారావు పెద్ద కర్మలో కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ నరసింహారావు మృతి చెందటం గ్రామానికి,పార్టీకి తీరని లోటని అన్నారు .నరసింహారావు కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి,రామిని విజయవర్ధన్ రెడ్డి,పసుపులేటి వినయ్ వర్ధన్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షులు సోమగాని రవి,మాజీ ఉపసర్పంచ్



మొలుగూరి ఉపేందర్,కలకొండ ఉపేందర్, గంటె పంగు విజయ్ దున్న శ్రీకాంత్ దున్న శ్రీను దాట్ల నాగేశ్వరరావు నెమ్మది స్వామి సాయి చీమల నాగరాజు సుభాని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరు నివాళులర్పించారు...

# ఉత్తమ ఉపాధ్యాయుడిగా గడ్డం శ్రీనివాసరెడ్డి ఎంపిక

రామన్నపేట సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి



మండలంలోని శోభనాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయ్యారు. గురుపూజోత్సవం రోజున కలెక్టరేట్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, డీఈవో సత్యనారాయణ చేతిలో మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ శోభనాద్రిపురం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నేను వచ్చిన సంవత్సరం కాలంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించానని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా కృషి చేశానని అన్నారు. ఈ అవార్డుతో నాపై బాధ్యత పెరిగిందని పేర్కొన్నారు. నేను పనిచేసే పాఠశాలను జిల్లాలో ముందు వరుసలో నిలపడానికి కృషి చేస్తానని తెలిపారు.

# 1140 గ్రాముల అక్రమ గంజాయి పట్టివేత .. ఆరుగురు నిందితుల అరెస్టు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి): బీహార్ నుంచి అక్రమంగా గంజాయి తీసుకువచ్చి విక్రయిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద 1140 గ్రాముల గంజాయిని ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు వెల్లడించారు. శనివారం పట్టణంలోని స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను హాజరు పరిచి వివరాలు తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు సౌగంద్ కుమార్ సింగ్, కరణ్ కుమార్ లు స్థానికంగా కూలీలుగా పనిచేస్తున్నారు. గంజాయి కి అలవాటు పడ్డ వారు స్థానికంగా గంజాయి సేవించే గాంధీనగర్ కు చెందిన కుక్కల వంశీ, దైద జగదీష్,తాళ్లగడ్డకు చెందిన షేక్ హైమద్, చైతన్య నగర్ కు చెందిన జంపాల నిఖిల్ లను కలుపుకొని ఈజీగా డబ్బు సంపాదించేందుకు బీహార్ నుండి తక్కువ రేటుకు గంజాయిని కొనుగోలు చేసి తీసుకువచ్చి, చిన్న ప్యాకెట్లుగా చేసి మరి కొందరికి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అన్నారు. ఈనెల 5వ తారీఖున రాంనగర్ బంధం శివారులోని హనుమాన్ వెంచర్ లో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారం అందటంతో వన్ టౌన్ సిఐ ఎం నాగభూషణరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సైదిరెడ్డి, తన సిబ్బందితో దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. కేసును చాకచక్యంగా చేదించిన సిఐఎస్ఐ లతోపాటు కానిస్టేబుళ్ళు నల్లగంతుల శ్రీను, డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# నడిగూడెంలో వినాయకుని లడ్డూను 32 వేలకు దక్కించుకున్న పవన్.



నడిగూడెం, నవంబర్ 06 ,ప్రజా జ్యోతి:

నడిగూడెం మండల కేంద్రంలో యంగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో తోట బజారులో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన వినాయకుని లడ్డ వేలం పాటలో నడిగూడెం గ్రామానికి చెందిన బండి పవన్ తండ్రి రంగారెడ్డి గ్రామంలో ఎన్నడూ లేని లేని విధంగా అత్యధిక ధర 32 వేల రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహేష్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు

రామన్నపేట సెప్టెంబర్ 7 ప్రజా జ్యోతి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నకిరేకంటి మహేష్ మృతి ఎంతో బాధాకరమని వారి కుటుంబం పెద్దదిక్కు కోల్పోయిందని తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి అంత్యక్రియలు గ్రామంలో సాయంత్రం జరుగగా వారు పాల్గొని మృతదేహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించి 25,000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఆదుకుంటానని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట ఇడం శ్రీనివాస్, పున్న వెంకటేశం, ఎడ్ల నరేందర్ రెడ్డి, పిట్ట మహేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# జర్నలిస్టులకు ఘనా సన్మానం ..వాసవి వారోత్సవాలు

**నల్గొండ సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి)**

కేసీ గుప్త జయంతి వాసవి వారోత్సవాల సందర్భంగా ఆరవ రోజు శనివారం రోజు వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ కపుల్స్ నల్గొండ ఆధ్వర్యంలో శనివారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి కాలనీ క్లబ్ అధ్యక్షులు గజవెల్లి ప్రసన్న, సత్తయ్య నివాసంలో శనివారం గజవెల్లి కరుణ ,జన్మదిన ము సందర్భంగా ఆమె సహకారంతో జర్నలిస్టులను ఘనంగా సహకరించి బహుమతిని అందజేశారు. సాక్షి ఫోటో జర్నలిస్టు కంది బజరంగ్ ప్రసాద్ ,జర్నలిస్టులు కోటగిరి రామకృష్ణ , సోమచంద్రశేఖర్ , రవి, మధు, దండంపల్లి రవి లను శాలు వాలతో ఘనంగా సన్మానించి బహుమతు లను అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధికారులు డిపిఓ గోపికృష్ణ, రీజియన్ చైర్మన్ రీజియన్ 3 కొమినిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 కొమ్మిరిశెట్టి రమాదేవి జోన్ చైర్మన్ గజవెల్లి సత్తయ్య జోన్ 2 రీజియన్ 3 డిస్టిక్ వి 104ఏ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్ నల్గొండ అధ్యక్షులుగజవెల్లి ప్రసన్న, కార్యదర్శి వనమా పద్మ




కోశాధికారి ఉప్పల నాగలక్ష్మి పూర్వాధ్యక్షులు వనమా లక్ష్మయ్య మురారి షె ట్టి కృష్ణయ్య, కలకొండ పెంటయ్య , సింగిరి కొండ గోవర్ధన్, వనమా మనోహర్ క్లబ్ సభ్యులు, సోమచంద్రశేఖర్ , ఇదుకులా నరసింహ, బండారు సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# 70 లక్షల నిధుల దుర్వినియోగం ఆరోపణలతో చింతకింది మురళిని బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేసిన నాయకత్వం



**ఆలేరు, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):**

ఆలేరు పట్టణంలోని రహదారి బంగ్లాలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో శనివారం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకుడు చింతకింది మురళిపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. చేనేత కళాకారులకు రావలసిన లబ్ధిని బినామీల పేర్లతో మళ్లించి సుమారు డెబ్బై లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని చేనేత సంఘం నాయకులు పాశిగంటి శ్రీను, బేతి రాములు ఆరోపణలు చేసినట్లు ఆయన వివరించారు. జిల్లా కలెక్టర్, ప్రస్తుత ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య దృష్టికి ఈ విషయం తీసుకెళ్లినా ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. అయితే పార్టీ ప్రతిష్ట కాపాడుకోవడం కోసం చింతకింది మురళిపై ఆరు సంవత్సరాలపాటు పార్టీ సభ్యత్వం సస్పెండ్ చేయాలని పార్టీ పెద్దలతో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారిని ఎవరినీ ఉపేక్షించము. ఇకపై చింతకింది మురళికి బిఆర్ఎస్‌తో ఎలాంటి సంబంధం ఉండదు అని మల్లేష్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, నాయకులు మోరిగాడి వెంకటేష్, బాలస్వామి, బింగి రవి పాల్గొన్నారు.

# ఏఎన్ఎంలకు పనిభారాన్ని తగ్గించాలి

**మునగాల సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి):-**

వైద్య ఆరోగ్య శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం లకు పని భారాన్ని తగ్గించాలని ఎన్సీడీ ఆన్లైన్ సేవలను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ శనివారం మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు 8వ తారీఖున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆ కార్యక్రమానికి వెళ్లడానికి పర్మిషన్ కావాలని డాక్టర్ వినయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు తాము కష్టపడుతున్నప్పటికీ ప్రభుత్వం ఆన్లైన్ సేవలతో పని ఒత్తిడి చేస్తుందని దీనివల్ల మానసిక ఇబ్బందికి గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తారీఖునకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు. ఎం.నరసమ్మ ,ఏ. సుచరిత, ఎం.లలిత,కే.పద్మ , తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

నాంపల్లి, సెప్టెంబర్,05(ప్రజా జ్యోతి):గణనాథుని నవరాత్రుల ఉత్సవాలు ముగిసిన సందర్భంగా శనివారం నాంపల్లి మండలంలో గణనాథుని నిమజ్జన శోభయాత్ర కన్నుల పండుగగా నిర్వహించారు.



అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం, గుగ్గిళ్ళు, పాయసం, సమర్పించారు. మండపాలలో తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ వేలం పాట చేపట్టారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం భక్తులు, పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆట పాటలు, కోలాటాలతో, టపాసులు తేల్చుతూ ఆనందంతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ గణనాథుని నామస్మరణతో ఊరేగించి గంగమ్మ వడికి చేర్చారు.

# వినాయకుని లడ్డు రూ.లక్ష 116 లకు దక్కించుకున్న సుధాకర్ రెడ్డి

**నాంపల్లి, సెప్టెంబర్ ,06(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఎదురుగా బృందావన్ కాలనీలోని ప్రతిష్టించిన వినాయకుని మండపం వద్ద నవరాత్రుల లడ్డు వేలం పాటలో ఒంటెద్దుగూడెం వాస్తవ్యులు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి రూ.లక్ష నూట పదహారుకి వేలం పాటలో దక్కించుకున్నారు. సందర్భంలో సుధాకర్ రెడ్డి దంపతులు మంగళహారతులలో స్వామివారికి పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకుని గణనాథుని లడ్డు తీసుకున్నారు. గణనాథుని లడ్డు దక్కించుకున్న వారికి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, మానసిక ప్రశాంతత కలుగుతుందని భక్తుల నమ్మకం.



# ప్రజా సమస్యల పరిష్కారంగా జిపిలు విధులు నిర్వహించాలని

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట కలెక్టరేట్,సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి) :శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ పాలన అధికారుల కౌన్సెలింగ్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నా మని, అభ్యర్థి సొంత నియోజకవర్గం కాకుండా



వేరే నియోజకవర్గంలో ఖాళీల జాబితా ప్రదర్శిస్తూ వారి ఇచ్చికాల మేరకు పోస్టింగ్ లు కేటాయిం చడం జరుగుతుందని తెలిపారు.నియామక పత్రాలు తీసుకున్న గ్రామ పాలన అధికారులు భాద్యతగా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమం లో సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,అధికారులు,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.



# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**రామన్నపేట సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

మండల కేంద్రంలోని క్రిష్ణవేణి పాఠశాల లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను అత్యంత భక్తిశ్రద్ధలతో సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి మాట్లాడుతూ సమాజంలో గురువు పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. సమాజ సంస్కరణ ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉందన్నారు. అనంతరం వివిధ పోటీలలో విజేతలైన ఉపాధ్యాయులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని జై గౌడ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు,14వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పంతంగి దశరథ గౌడ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డు మెయిన్ రోడ్ స్నేహ నగర్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాల 18వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద లడ్డూ వేలం పాటను నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో బీ ఆర్ ఎస్ పార్టీ 14వ వార్డు అధ్యక్షులు అన్నపూర్ణపు నరేందర్ గౌడ్



రూ.18116కు స్వామి వారి లడ్డూను దక్కించుకున్నారు.కమిటీ ఆధ్వర్యంలో 41 కేజీల లడ్డూకు నిర్వహించిన లక్కీ డ్రా లో రాజేష్ లలిత లడ్డూను గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు మనోజ్,సందీప ్,బన్నీ, సంజయ్, చింటూ, నాని,సాయి,గోపి, కౌశిక్,గోపి, నసీర్, నదీమ్,అజయ్, రోహిత్, శ్రీను, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి వర్దతి వేడుకలు

**వలిగొండ సెప్టెంబర్06(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



మండలకేంద్రంలో శనివారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులు స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రథమ వర్ద%శీ%తి సందర్భముగా అభిమానులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం మండలంలోని టేకులసోమారంలోని సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో వికలాంగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బడుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, పనుమటి దామోదర్ రెడ్డి, కంకల కిష్టయ్య, రాహూప్, మస్క నర్సింహా, నానచర్ల రమేష్, కంకల శ్రీనివాస్, కూర వెంకన్న, అఫ్రోజ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా పండ్ల పంపిణీ

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి )**




: మండల పరిధిలోని పోతినేనిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బీమ్ పాక సైదులు అర్చన పెళ్లిరోజు సందర్భంగా మండలంలోని ఆదరణ వృద్ధాశ్రమంలో పెళ్లిరోజు సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అక్షర ప్రతినిధి చెరుకుపల్లి శాంతి కుమార్, ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి గుండెబోయిన సత్యనారాయణ యాదవ్, ఆశ్రమ వ్యవస్థాపకులు నూతన గంటి కృష్ణ కవిత, గంధం ఎల్లయ్య, సైదులు, కోటి, వాజ్పేయి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో సెప్టెంబర్ 9న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సు

**ఆలేరు, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):**

ఈ నెల 9న భువనగిరి దివ్య ఫంక్షన్ హాల్లో జరగనున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రజా సదస్సుకు విజయవంతం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు.శనివారం ఆలేరు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించిన సిపిఎం జిల్లా నాయకులు ఎంఏ ఇక్బాల్, మోరిగాడి రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటం భూస్వాములు, జాకీర్దారుల అణచివేతకు వ్యతిరేకంగా రైతాంగం చేసిన గెరిల్లా పోరాటమని పేర్కొన్నారు. ఆ పోరాటం ద్వారా మూడు వేల గ్రామాలను విముక్తం చేసి, దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చారిత్రాత్మక సంఘటనగా గుర్తుచేశారు.అయితే, ఆ కాలంలో సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా నిలిచిన ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ బిజెపి ఇప్పుడు ఓట్ల కోసం పోరాటాన్ని మతాల మధ్య ఘర్షణగా చిత్రీకరిస్తోందని విమర్శించారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే బిజెపి కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని ఇక్బాల్ పిలుపునిచ్చారు.సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 9న జరిగే ప్రజా సదస్సు ద్వారా పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఘనగాని మల్లేశం, మోరిగాడి అశోక్, మొరిగాడి అంజయ్య, ఎండి ఖలీల్, ఎండి మతిన్, ఘనగాని రాజు, మొరిగాడి లక్ష్మణ్, బర్ల సిద్ధులు, ఎర్ర రాజు, కాసుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## తల్లి ఒడిలో చేరుకున్న గణపయ్య





**రామన్నపేట సెప్టెంబర్ 06 ప్రజా జ్యోతి**

రామన్నపేట పట్టణ కేంద్రంలో శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నందు ఆవరణంలో చిలుకూరి విజయ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గణేష్ ను ప్రతిష్టించి తొమ్మిది రోజులు పూజలు నిర్వహించుకొని ఎంతో ఘనంగా శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించినారు గంగమ్మ ఒడిలో గణేశుని నిమజ్జనం నిమర్జనం చేసినారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రాంతి గణేష్ మండపం వద్ద మహా అన్నదానం

**గణనాథుని ప్రత్యేక పూజలు పాల్గొన్న స్థానిక సీఐ శ్రీను నాయక్**

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. నందికొండ పట్టణం లో క్రాంతి యువజన సేవా సంఘం 23వ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా శనివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, నాగార్జునసాగర్ హిల్ కాలనీ కాన్వెంట్ లైన్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు,అనంతరం మండపం లో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకొని స్వామివారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా క్రాంతి గణేష్ కమిటీ సభ్యులు,సీఐ శ్రీను నాయక్ ను ఘనంగా సాలువాతో సన్మానించారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు,ఈ అన్నదాన కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు హాజరైనారు.ఈ కార్యక్రమంలో క్రాంతి యువజన సేవా సంఘం అధ్యక్షులు శివ ఉపాధ్యక్షులు నిమ్స్ శివ,కోశాధికారి వెంకట్, సత్యనారాయణ,సాయి,నిఖిల్,వార్డెన్ సాయి,శివ నాగులు,భరద్వాజ్, సైదులు,హేమంత్,పవన్,జీవన్,శీను మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైష్ణవి గ్రాండ్ హోటల్ లో భారీ చోరీ

## సుమారు 80 లక్షలు అపహరించిన గుర్తు తెలియని దొంగలు

**మిర్యాలగూడ, ఆగస్టు 06,(ప్రజాజ్యోతి):**









మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో ఉన్న వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో శుక్రవారం రాత్రి జరిగిన భారీ దోపిడీలో గుర్తుతెలియని దుండగులు సుమారు 80 లక్షల నగదు అపహరించు కపోయారు. డీఎస్పీ కే రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల మేరకు బ్యాంకులకు వరుసగా రెండు రోజులు సెలవులు రావడంతో వైష్ణవి యాజమాన్యానికి చెందిన ఇతర బ్రాంచీల నుండి వసూలైన నగదును సిబ్బంది శుక్రవారం హోటల్ పై అంతస్తులోని గది లో కప్ బోర్డు సొరుగులో నగదును భద్రపరిచారు. యధావిధిగా శనివారం హోటల్ కు చేరుకున్న చేరుకున్న యజమాని రావిరాల రవికుమార్ సోరుగులు తెరిచి ఉండటం, నగదు కనిపించకపోవడం తో వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సిఐలు నాగభూషణరావు, సోమ నరసయ్య, పిఎన్ డి ప్రసాద్ లు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. విచారణ లో భాగంగా నల్లగొండ నుండి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్లను రప్పించి ప్రాథమిక ఆధారాలు సేకరించారు. సి సి ఫుటేజ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫుటేజీలో ఎవరూ లేని సమయంలో ఓ వ్యక్తి వచ్చి డబ్బుల బ్యాగును తీసుకెళుతున్నట్లు గుర్తించారు. నిందితుడి కోసం అన్ని కోణాలలో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. కాగా ప్రధాన హైవేపై నిరంతరం నిఘా కెమెరాలు పనిచేస్తుండగా, నగదు అపహరణకు గురికావడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇంటి దొంగల పనా, లేక బయటి వారి పనా అని తేల్చే పనిలో పడ్డారు పోలీసులు.

# ఎమ్మెల్యే సహకారంతో రూ. 50 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం

**– హర్షం వ్యక్తం చేసిన దేవలమ్మ నాగారం ప్రజలు**



**చౌటుప్పల్, సెప్టెంబర్ 6 ( ప్రజా జ్యోతి )**

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య తెలిపారు. శనివారం దేవలమ్మ నాగారంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి రూ.50 లక్షల హెచ్ఎండిఏ నిధులు కేటాయించిన ఎమ్మెల్యేకు దేవలమ్మ నాగారం ప్రజల తరఫున ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆది మహా విష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పన్నాల రాజు రెడ్డి, మాజీ సర్పంచ్ వర్కల మహేందర్ గౌడ్, సురుగు శ్రీనివాస్ గౌడ్, బూసి రెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీజీ లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

## విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి, సెప్టెంబర్,06(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని బోధించే గొప్ప వ్యక్తి గురువు అన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందన్నారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. రాధాకృష్ణ జీవితం, సేవలు ప్రతి విద్యార్థికి మార్గదర్శకం అని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల బోధన సేవలను ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని, పట్టుదల, ఇష్టంతో చదివి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. సర్వేపల్లి ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపాల్ సామల వెంకటేష్, రామేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి**

పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి,గురుకుల విద్యాలయ జాయింట్ సెక్రెటరీ అన్నారు,శనివారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలను గురుకుల విద్యాలయ సంస్థ జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ సందర్శించారు, పాఠశాలలో ఉన్న వసతి గృహం విద్యార్థుల యొక్క తరగతి గదులను పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ తో కలిసి పరిశీలించారు,ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కు రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేస్తుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని అన్నారు, విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలి,అప్పుడే పాఠశాలకి ఉపాధ్యాయులకి తల్లిదండ్రులకు గౌరవం పెరుగుతుంది,విద్యార్థులు తమకు తెలువని ఏ అంశాలైన ఉపాధ్యాయులను సంప్రదించాలి,పాఠశాలలో ఉపాధ్యాయులు 24 గంటలు అందుబాటులో ఉంటున్నారు,వారి ద్వారా విద్యార్థులు విద్యలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవికుమార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాధవి లత ఏటిపి సంతోష్ సరిత ఇతర ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.



# ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని సర్వే చేసిన రెవిన్యూ అధికారులు

నిడమానూరు, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థలాన్ని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు శనివారం నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలోని 358,361 సర్వే నెంబర్లో ఉన్న భూమి స్థలాన్ని సర్వే పరిశీలించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన కందికట్టె అనిత 358,361 సర్వే నెంబర్లో ఉన్న 4.20గుంటల భూమిని ప్రభుత్వం చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన స్థలాన్ని ఇచ్చేందుకు ఒప్పుకొని నిడమానూరు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య కు హామీ పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు తహసిల్దార్ జంగాల కృష్ణయ్య , డిఈ శైలజ , మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్ ,విజయ్ కుమార్ గౌడ్, సర్వెయర్ విజయ్, రూపని కృష్ణయ్య,పంచాయతీ సెక్రెటరీ మాధవి ప్రియ, నరేందర్, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ప్రసాదం పంపిణి చేసిన పీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి

భువనగిరి,సెప్టెంబర్ 6(ప్రజాజ్యోతి



భువనగిరి పట్టణం లో టి ఆర్ కే ఫౌండేషన్ ద్వారా గత 40 ఏళ్ళ నుండి వినాయక చవితిని,పురస్కరించుకొని నిమజ్జనం,రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న పిసిసి డిలీ గేట్ మెంబర్ టి ఆర్ కే,ఫౌండేషన్ చైర్మన్ తంగేళ్లపల్లి రవికుమార్ ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,పాల్గొన్నారు. భువనగిరి,వినాయక మండపాలను సందర్శించి పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని వందల మంది భక్తులకు తన సొంత నిధులతో అన్నదానం చేయడం చాలా గర్వ కారణమని అన్నారు.అలాగే ఉచితంగా భక్తులకు సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఆ గణ నాధుడి దీవెనలు వారి కుటుంబ సభ్యులపై ఎల్లవేళలా ఉండాలని అన్నారు.ఎమ్మెల్యే వెంట. పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు.కూర వెంకటేష్. పోతం శెట్టి వెంకటేష్.27 వ వార్డ్ కౌన్సిలర్ నాజిమ సలాఉద్దీన్.తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 15వ వార్డు భాగ్యనగర్ కాలనీ రోడ్డు నెంబర్ 2లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుని విగ్రహ వద్ద శనివారం లడ్డూ వేలం పాట నిర్వహించారు.లడ్డూ వేలం పాటలో పొదిళ్ల రామకృష్ణ రూ.14500కు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు.గణపతి నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన దాతలు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.గణపతి నవరాత్రి ఉత్సవాలలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు అన్నపూర్ణపు నరేందర్ గౌడ్,సభ్యులు మణి,రాహుల్ ,గణేష్,సాయి కుమార్, సందీప్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



చండూరు సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)

నల్గొండ జిల్లా చండూరు మండలం లోని గ్రామాలలో నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి శోభయాత్రతో బయలుదేరారు. ఒక శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలోని భవాని శంకర్ నగర్ లో ఏర్పాటు చేసిన గణనాథని శోభయాత్రలో భక్తులు భజన కీర్తనలతో శోభయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. గణనాథుల శోభ యాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భవాని శంకర యూత్ కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ అధికార, సిబ్బంది నిర్లక్ష్యం విడనాడాలి - కాసాల

సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):

చండూరు మండలంలోని కస్తాల గ్రామానికి చెందిన జెట్టి మహేందర్ యొక్క వ్యవసాయ పొలంలో సంవత్సర కాలంగా చేతికి అందే ఎత్తులో విద్యుత్ తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయని, ఈ విషయమై సంబంధిత అధికారులు నిర్లక్ష్యాన్ని విడనాడాలని భారతీయ జనతా కిసాన్ మోర్చా నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు కాసాల వెంకట్ రెడ్డి అన్నారు. కస్తాల గ్రామంలోని సంబంధిత రైతు యొక్క వ్యవసాయ పొలాన్ని శనివారం



ఆయన సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. విద్యుత్ తీగలు కిందికి వేలాడటం మూలంగా ప్రమాదం పొంచి ఉందని తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. లేనియెడల చండూరు మండల సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి వచ్చి ధర్నా కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చిన లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు



బొమ్మలరామారం మండలం, సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో జాతీయ ఎస్టీ కమిషన్ హుస్సేన్ నాయక్ రావడం జరిగింది లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండలంలో ఉన్న వివిధ సమస్యల గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, బొమ్మగామారం నుండి మోడల్ స్కూల్ కి బస్సు సౌకర్యం గురించి మరియు చీకటి మామిడి నుండి కండ్ల కుంట తండా మరియు మర్యల రోడ్డు గురించి, మరియు వివిధ సమస్యల మీద వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్, బిజెపి మండల అధ్యక్షులు వినోద్ నాయక్, ఎన్ హెచ్ పి ఎస్ బొమ్మలరామారం మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, తుర్కపల్లి మండల అధ్యక్షులు రమేష్ నాయక్, మాజీ జడ్పీటిసి రాజేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి పక్కిరెడ్డి రాజేందర్ రెడ్డి, యువజన నాయకులు పరమేష్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షులు భాస్కర్,జీ వి యస్ మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్,జిల్లా నాయకులు రమేష్ నాయక్,సర్పంచ్ శంకర్ నాయక్,నవీన్ గౌడ్, సర్పంచ్ రాము నాయక్, రెడ్డి నాయక్, భూక్యా పాండు నాయక్,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## చైన్ స్నాచింగ్ నేరగాళ్ల అరెస్టు

### బంగారు పుస్తెలతాడు స్వాధీనం

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు

హాలియా,సెప్టెంబర్6(ప్రజా జ్యోతి)

బైకుపై వచ్చి మహిళల మెడలో బంగారు గొలుసులు దొంగించే ముఠాను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించారు. హాలియా పోలీస్ స్టేషన్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ రాజశేఖర రాజు వివరాలు వెల్లడించారు. ఆగస్టు 27న సాయంత్రం శ్రీనాథపురం స్టేజి నుంచి గ్రామం వైపునకు నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ మెడలోని సుమారు 3 తులాల బంగారు పుస్తెల తాడును ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు పల్సర్ బైక్ పై వచ్చి బలవంతంగా లాక్కొని పరారయ్యారు. బాధితురాలి వెంటనే హాలియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో శుక్వరారం హాలియా పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి.సాయి ప్రశాంత్, సిబ్బంది సహకారంతో కొత్తపల్లి గ్రామ శివారులోని బాలాజీ రైస్ మిల్ దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతున్న పెద్దవూర మండల చలకుర్తి గ్రామానికి చెందిన కల్లూరి బ్రహ్మారెడ్డి అలియాస్ చింటూ, మూల మాధవ రెడ్డిలను అదుపులోకి తీసుకుని, స్టేషన్ కు తీసుకెళ్లి విచారణ నిర్వహించారు. దీంతో నిందితులు దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకోవడంతో, నేరానికి ఉపయోగించిన పల్సర్ బైక్, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పెద్దవూరు మండలం చలకుర్తి గ్రామంలోని ఓ ఇంటి వద్ద దాచిపెట్టిన 3తులాల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు.వారివద్ద నుంచి బంగారు పుస్తెల తాడును, బైక్ , 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితులను నిడమనూరు కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. హాలియా సీఐ సతీష్ రెడ్డి, పర్యవేక్షణలో,ఎస్ఐ బి.సాయి ప్రశాంత్,నిడమనూర్,ఎస్ఐ . సురేశ్,హాలియా పీయస్ సిబ్బంది కానిస్టేబుళ్లసురేష్,హరి ప్రసాద్, కొప్పెర వెంకటేశ్వర్లు,కొండా రమేశ్ గౌడ్,హఫీజ్,శివరాజ్,రైటర్ క్రిష్ణ, మునిల విశేష కృషి చేశారు. వారి శ్రద్ధ,కృషి ఫలితంగా ఈ కేసు తక్కువ సమయంలోనే చేదించారు.



# తన గురించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై మోదీ స్పందన

మోదీ గొప్ప ప్రధాని అంటూనే, ఆయన చర్యలపై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రంప్

మోదీతో స్నేహం ఎప్పటికీ కొనసాగుతుందని వ్యాఖ్య

ట్రంప్ సానుకూల దృక్పథాన్ని అభినందించిన మోదీ

హైదరాబాద్,

భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఒకవైపు మోదీని గొప్ప ప్రధానమంత్రి అంటూ ప్రశంసించిన ఆయన, అదే సమయంలో ఆయన తీసుకుంటున్న కొన్ని చర్యల పట్ల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హుందాగా స్పం దించారు. వివరాల్లోకి వెళితే, భారత్–అమెరికా సంబంధాలపై ట్రంప్ మాట్లాడుతూ, "ఇరు దేశాల మధ్య ఒక ప్రత్యేకమైన బంధం ఉంది. దీనిపై ఎటువంటి ఆందోళన అవసరం లేదు. కొన్ని కొన్ని సందర్భాల్లో మాత్రమే మా మధ్య భేదాభిప్రాయాలు వస్తాయి. ప్రధాని మోదీతో నా స్నేహం ఎప్పటికీ ఇలాగే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు. అయితే, "మోదీ గొప్ప ప్రధానమంత్రి. కానీ ఈ సమయంలో ఆయన చేస్తున్నది నాకు నచ్చడం లేదు" అని పేర్కొనడం ప్రాధాన్యత సంతరి ంచుకుంది. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ సానుకూలంగా స్పందించారు. ట్రంప్ అభిప్రాయాలను, రెండు దేశాల మధ్య సంబంధాల పట్ల ఆయనకున్న సానుకూల దృక్పథాన్ని తాను అభినందిస్తున్నట్లు తెలిపారు. భారత్, అమెరికా దేశాలు ఉజ్వల భవిష్యత్తు దిశగా పయనిస్తున్నాయని, వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకు సాగుతున్నాయని మోదీ పేర్కొన్నారు. ఇరు దేశాల నేతల మధ్య జరిగిన ఈ సంభాషణ, అంతర్జాతీయ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది.

# మరోసారి రికార్డులు బద్దలుకొట్టిన బాలాపూర్ లడ్డూ

రూ. 35 లక్షలకు లడ్డూను లడ్డూను దక్కించుకున్న దశరథ్ గౌడ్

హైదరాబాద్,

ప్రతి ఏటా ఎంతో ఆసక్తి రేకెత్తించే బాలాపూర్ గణపతి లడ్డూ వేలం ఈసారి కూడా కొత్త రికార్డు నెలకొల్పింది. తన పాత రికార్డును తానే బద్దలు కొడుతూ ఈ ఏడాది ఏకంగా రూ. 35 లక్షల భారీ ధర పలి కింది. వినాయక చవితి ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఈ లడ్డూ వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. హైదరాబాద్‌లోని కర్మన్‌ఘా ట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ ఈ ప్రతిష్ఠాత్మకమైన లడ్డూను దక్కించుకున్నారు. ఈ ఏడాది జరిగిన వేలం పాటలో మొత్తం 38 మంది పోటీ పడ్డారు. హోరాహోరీగా సాగిన ఈ వేలంలో చివరికి దీనిని దశరథ్ గౌడ్ దక్కించుకున్నారు. గతేడాది ఈ లడ్డూ రూ. 30.01 లక్షలకు అమ్ముడుపోగా, ఆ రికార్డును ఈ సంవత్సరం సునాయాసంగా అధిగమించింది. గతేడాది కొలను శంకర్ రెడ్డి లడ్డూను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

# మరోసారి ప్రారంభమైన ప్రాజెక్టు క్రస్ట్ గేట్లు

రెండు గేట్ల ద్వారా 16,138 క్యూసెక్కుల నిరు విడుదల

ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 69,738,కొనసాగుతుంది

నాగార్జున సాగర్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ ప్రాజెక్టు వరద నీరు స్వల్పంగా రెండవసారి విడుదల చేశారు, మూడోసారి సెప్టెంబర్ 6 న ప్రాజెక్టు రెండు గేట్లను తెరవడంతో ప్రాజెక్టుకు జలకల సంభవించుకుంది ,ప్రాజెక్టుకు పూర్తిస్థాయి నీటిమట్టం,590, అడుగులు కాగా ప్రస్తుతం 589.70 అడుగులుగా ఉంది,ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నిటి సామర్థ్యం,312.0450, కాగా,ప్రస్తుతం నీటి సామర్థ్యం, 311.1486,ఉంది,ప్రస్తుతం రెండు క్రస్ట్ గేట్ల ఐదు అడుగుల మేరా గేట్లను ఎత్తి,16,1 38,క్యూసెక్కుల నిరు విడుదలవుతుంది,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 69,738,క్యూసెక్కుల నీరు కొనసా గుతుంది, అదేవిధంగా దిగువకు 69,738 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది,కుడి కాలువ ద్వారా,9,500,క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా,8,108,క్యూసెక్కులు,ప్రధాన జల విద్యుత్



కొనసాగుతున్నడంతో శనివారం సాయంత్రం ప్రాజెక్టు అధికారులురెండు ప్రధాని రేడియల్ క్రస్ట్ గేట్లను తెరిసి నీటిని దిగకు విడుదల చేస్తున్నారు,
జూలై 27 న ప్రాజెక్టు గేట్లను ప్రారంభించారు, ఆగస్టు 7న

కేంద్రం ద్వారా,33,292 ,క్యూసెక్కులు,ఎస్ఎల్బీసీ ద్వారా,2,400,క్యూసెక్కులు,వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు,కొనసాగుతుంది.

# గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ గణనాథుడు..

ఘనంగా ముగిసిన మహా నిమజ్జనం

హుస్సేన్ సాగర్‌లో లంబోదరుడికి భక్తుల ఘన వీడ్కోలు

భారీ క్రేన్ సహాయంతో విగ్రహ నిమజ్జనం

భక్తజన సంద్రంగా మారిన ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలు

గణపతి బప్పా మోరియా నినాదాలతో మార్మోగిన వీధులు

హైదరాబాద్ నగరానికే తలమానికమైన ఖైరతాబాద్ మహాగణపతి గంగమ్మ ఒడికి చేరాడు. లక్షలాది మంది భక్తులు 'గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన జయజయధ్వానాల నడుమ హుస్సేన్ సాగర్‌లో విగ్రహ నిమజ్జనం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంతో నవరాత్రుల పాటు అశేష భక్తజన పూజలందుకున్న గణనాథుడి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. శనివారం ఉదయం 7 గంటలకు ఖైరతాబాద్ నుంచి కదిలిన గణనాథుడి శోభాయాత్ర, మధ్యాహ్నం 12 గంటల సమయానికి ట్యాంక్‌బండ్‌కు చేరుకుంది. ఈ యాత్ర కోసం విజయవాడ నుంచి ప్రత్యేకంగా తెప్పించిన భారీ వాహనాన్ని వినియోగించారు. దారి పొడవునా చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి నీరాజనాలు పలికారు. మహాగణపతిని కడసారి చూసేందుకు జనం పోటెత్తడంతో ట్యాంక్‌బండ్, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు పూర్తిగా కిక్కిరిసిపోయాయి. అనంతరం ఎన్టీఆర్ మార్గ్‌లోని నాలుగో నంబర్ క్రేన్ వద్దకు విగ్రహాన్ని చేర్చారు. అక్కడ ఖైరతాబాద్ ఉత్సవ సమితి సభ్యులు స్వామివారికి తుది పూజలు నిర్వహించారు. పూజల అనంతరం, భారీ క్రేన్ సాయంతో లంబోదరుణ్ణి నెమ్మదిగా హుస్సేన్ సాగర్‌లోకి నిమజ్జనం చేశారు. దీంతో ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జన పర్వం ప్రశాంతంగా ముగిసింది.